
# పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ

- ప్రతి ఓటరుకు తప్పనిసరిగా సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలి
- పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసి అవసరమైన శిక్షణ అందించాలి
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు అవసరమైన అనుమతులను నిబంధనల మేరకు సకాలంలో అందించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు


మెదక్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ) : ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. రాష్ట్ర శాసనసభ -2023 ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సీఈవో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ 80 ఏండ్లు పైబడిన వృద్ధులు, 40శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యాంగులకు వారివారి ఇండ్ల వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన ఏర్పాట్ల గురించి ఆయా జిల్లాల ఎన్నికల అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లు, పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టిన కసరత్తులు గురించి ఆరా తీశారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఈవో సూచించారు. నూతన ఓటర్లకు పోస్టల్‌శాఖ ద్వారా ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, వాటి వివరాలను సమర్పించాలన్నారు.

**ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలి**

జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, ప్రతి రోజూ ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై నివేదిక అందించాలని, ప్రతి రోజూ నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై రివ్యూ నిర్వహించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేయాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవీఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పక్కాగా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని హితవు పలికారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధ పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిర్ణీత గడువులో అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను తక్షణమే స్పందిస్తూ, ఎఫ్ఐఆర్ నమోదు చేయించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో పద్మశ్రీ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మన పథకాలు దేశానికే ఆదర్శం

ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి



వాసర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

సిర్గాపూర్, నవంబర్ 21 : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన సీఎం కేసీఆర్‌తోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వాస ర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణను నిర్మించుకోవాలంటే రాష్ట్రంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలను కోరారు. రాష్ట్రం లో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏరాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీపీ జార మైపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మాధవరావు పాటిల్, మండలాధ్యక్షుడు సంజీవరావు, నాయకులు పాల్గొన్నారు.

## జోగిపేటలో జోరుగా ప్రచారం



అందోల్ : అందోల్ -జోగిపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

అందోల్, నవంబర్ 21: కారుగుర్తుకు ఓటేసి.. బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి అందోల్-జోగిపేటలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో తిరుగుతూ స్థానిక అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని కండ్ల ముందు కనబడుతున్న అభివృద్ధిని చూసి స్థానికుడికి ఓటేయాన్నారు. అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని వార్డులన్నీ నాలుగేండ్లలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అనంతరం పలు వార్డులకు చెందిన కాంగ్రెస్ నాయకలు బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్,మాజీ ఎంపీపీ రామాగౌడ్, ఏఎంపీ మాజీ చైర్మన్లు మల్లికార్జున్‌గుప్తా, నాగభూషణం నాయకులు శివశేఖర్, వెంకటేశం, శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



అందోల్ : కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

## పీఓలు, ఏపీఓలు ఓటు హక్కును వినియోగించుకోవాలి



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి రాజర్షిషా

నర్సాపూర్, నవంబర్ 21 : నర్సాపూర్ నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించే 1072 మంది పీఓలు, ఏపీవోలు ఈ నెల 22,24,25 తేదీల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని, వారికి నర్సాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి రాజర్షిషా సూచించారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు ఏర్పాటు చేసిన పోలింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి రాజర్షిషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఇతర నియోజకవర్గం నుంచి వచ్చి మెదక్ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న పోలీసు, సెక్టోరియల్ అధికారులకు ఈ నెల 23,24,25 తేదీల్లో ఐడీవోసీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ విషయాన్ని అభ్యర్థులకు కూడా సమాచారం అందించామని వెల్లడించారు. అనంతరం నర్సాపూర్ ఆర్‌డీవో కార్యాలయాన్ని, బ్యాలెట్ పేపర్లను పరిశీలించారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు, నోడల్ అధికారి శ్రీనివాస్, ము న్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తోనే అభివృద్ధి

- ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థిస్తున్న ఖేడ్ ఎమ్మెల్యే సతీమణి
- ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ప్రజాప్రతినిధులు



పెద్దశంకరంపేట ప్రచారంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సతీమణి జయశ్రీరెడ్డి

పెద్దశంకరంపేట, నవంబర్ 21 : నారాయణఖేడ్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని భారీ మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సతీమణి జయశ్రీరెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం పెద్దశంకరంపేట పట్టణంలో ప్రచారంలో భాగంగా ఇంటింటికకీ ప్రతి గడపనూ తిరుగుతూ ఓటును అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నారాయణఖేడ్ నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందిందో అందరికీ వివరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ఇంటింటికీ అందజేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, కేంద్రపుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మురళీపంతులు, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, సు భాశ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

## అందోల్‌లో ఎగిరేది గులాబీ జెండానే..



అందోల్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్

అందోల్, నవంబర్ 21: అందోల్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే నని.. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి సీఎం అయ్యేది కేసీఆర్‌నని అందోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ అన్నారు. మంగళవారం పోతులబొగుడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందోల్‌లో కాంగ్రెస్-బీజేపీలు ఒక్కటై ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. నాయకులు జైపాల్‌రెడ్డి, లింగాగౌడ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.